ప్రజాశక్తి

ఆదివారం 22 అక్టోబర్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఆస్పత్రుల అభివృద్ధి డొల్ల!

- పల్నాడులో ప్రసవాలకు వైద్య సిబ్బంది విముఖత
- భార్యకు డెలివరీ హడావుడిలో భర్త దుర్మరణం
- తండ్రిని కోల్పోయిన నలుగురు చిన్నారులు
- రహదారి అధ్వానం- ప్రాణాలు తీసిన ప్రమాదం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి/నర్సరావుపేట/కారంపూడి

ఒక గర్భిణీ ప్రసవం కోసం మూడు గంటలపాటు నరకయాతన అనుభవించారు. దాదాపు 80 కిలో మీటర్లు ప్రయాణించారు. ఆమెను మూడు గంటల పాటు మూడు ఆస్పత్రులకు తిప్పారు. ఇది ఎక్కడో మారు మూల ప్రాంతంలో జరిగిన ఘటన కాదు... రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని సొంత జిల్లాలోనే. పల్నాడులో శుక్రవారం రాత్రి 10 గంటల నుంచి ఒంటి వరకు ఒక మహిళ అనుభవించిన దుర్భరపరిస్థితి చివరకు ఆమె భర్త ప్రాణాలనే బలి తీసుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సదుపాయాల్లేక ప్రజలు అల్లాడుతున్నారని ఈ ఘటన అద్దం పడుతోంది.

ఏళ్లు గడుస్తున్నా పల్నాడులో సరైన వైద్య సదుపాయాలులేక వేలాది మంది నిత్యం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు వస్తుంటారు. పల్నాడు జిల్లాలోని ఏ ఆస్పత్రికి వెళ్లినా ఎక్కువ మంది రోగులను జిజిహెచ్‌కు రిఫర్ చేయడం పరిపాటైంది. తాజాగా కొత్తగా పల్నాడు జిల్లా ఏర్పడిన తరువాత నరసరావుపేటకు ఆస్పత్రికి కొంతమంది రిఫర్ చేస్తున్నారు. పల్నాడు జిల్లాలో ఇప్పటికీ పలు పిహెచ్‌సిలు, కమ్యూనిటీ ఆస్పత్రుల్లో కనీస సదుపాయాల లేమి కారణంగా ప్రసవాలు కూడా చేయలేకపోతున్నారు. తమకు రిస్క్ ఎందుకులే అని పెద్దాసుపత్రికి పంపిస్తే సరిపోతుందనే ధోరణి గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రుల వైద్యులు, సిబ్బందిలో పెరిగిపోయింది. వైద్య పరంగా ఏదో ఒక సాకు చెబితే రోగి బంధువులు కంగారు పడి అక్కడి నుంచి వెళ్లిపోతారులే అనే భావన పెరిగింది. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా వారూ ఏమీ చేయలేకపోతున్నారు.

కారంపూడి, గురజాల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఒక మహిళ తన భర్తను కోల్పోగా నలుగురు పిల్లలు తండ్రి లేని వారిగా మారారు. భార్యను ప్రసవం కోసం కారంపూడి, గురజాల ఆస్పత్రికి తీసుకువెళ్లి అక్కడ సౌకర్యాలు లేవని వైద్య సిబ్బంది నరసరావుపేటకు పంపితే డబ్బు కోసం స్వస్థలం కారంపూడి వెళ్లి వస్తానని బంధువులతో భార్యను నర్సరావుపేటకు పంపిన బత్తిన ఆనంద్ శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన విషాద సంఘటన పల్నాడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. నరసరావుపేట ఆస్పత్రిలో పండంటి బిడ్డకు జన్మనిచ్చిన బత్తిన రామాంజికి ఆమె భర్త రోడ్డు ప్రమాదంలో మరణించాడనే విషయం కుటుంబ సభ్యులను తీవ్రంగా కలవరపర్చింది. మాటలకందని ఈ విషాద ఘటన నరసరావుపేట ఆస్పత్రిలో పలువురిని కంటతడి

2లో

భార్య ప్రసవం, భర్త మృతి.. ఒకే ఆస్పత్రిలో

వార్త మెయిన్‌లో

పల్నాడు జిల్లాలో తీవ్ర విషాద ఘటన

మృతుని స్వగ్రామమైన కారంపూడిలోని నివాసం వద్ద బత్తిన ఆనంద్ మృతదేహం

స్వాధీనం చేసుకున్న మందులు, ఎరువులు, వాహనం వద్ద అధికారులు

రూ.31.35 లక్షల పురుగు మందులు సీజ్

ప్రజాశక్తి -పల్నాడు జిల్లా

బిల్లులేమీ లేకుండా తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్‌కు రవాణా చేస్తున్న ప్రముఖ కంపెనీలకు చెందిన రూ.31.35 లక్షల రసాయనిక పురుగు మందులను వ్యవసాయ శాఖాధికారులు శనివారం సీజ్ చేశారు. మందులను రవాణా చేస్తున్న వాహనాన్ని నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయానికి సమీపంలో అధికారులు

2లో

పల్నాడు జిల్లా నరసరావుపేటలో అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

8లో

ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

గుంటూరులో ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

రూ.31.35 లక్షల పురుగు మందులు సీజ్

(మొదటి పేజీ తరువాయి)

అడ్డగించగా డ్రైవర్, క్లీనర్ వాహనాన్ని నిలిపేసి పరారయ్యారు. అనంతరం అందులోని మందులను అధికారులు తనిఖీ చేయగా అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తేలిందని పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి తెలిపారు. వాహనాన్ని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రముఖ కంపెనీలైన ఇండోఫిల్, బేయర్, పెస్టిసైడ్ ఇండియా కంపెనీలకు చెందిన పురుగు మందులను బిల్లులు లేకుండా, అనధికారికంగా తరలిస్తున్నట్లు చెప్పారు. పురుగు మందులు, ఎరువులను అక్రమంగా నిల్వ చేసినా, బిల్లులు లేకుండా రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణంలోని నిల్వలను రికార్డుల్లో నమోదు చేయాలని, వివరాలు బోర్డుపై తప్పనిసరిగా రాయాలని చెప్పారు. పురుగు మందులు, ఎరువుల అమ్మకాలకు ఆయా కంపెనీలు అనుమతి పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. నిబంధనలు పాటించకుంటే నిల్వలు సీజ్ చేస్తామని, వాటి నాణ్యత, పరిమాణాలను పరిశీలనకు శాంపిల్స్‌ను పరిశోధన శాలకు పంపిస్తామని తెలిపారు. తనిఖీల్లో ఎడిఎ రవికుమార్, నరసరావుపేట మండలం అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మస్తానమ్మ, వ్యవసాయ విస్తరణ అధికారులు బ్రహ్మయ్య, బోసు, రామిరెడ్డి, మస్తాన్, విఆర్ఒ పృథ్వీరాజు పాల్గొన్నారు.

ఆస్పత్రుల అభివృద్ధి డొల్ల!

(మొదటి పేజీ తరువాయి)

పెట్టించింది. కారంపూడి నుంచి గురజాల వరకు భార్యతో ఉన్న రామాంజి భర్త బత్తిన ఆనంద్ (31) శుక్రవారం అర్ధరాత్రి కారంపూడిలోని ఇంటికి వెళ్లి తిరిగి వస్తూ మార్గమధ్యంలో జూలకల్లు వద్ద రహదారిపై పెద్ద గుంతలో పడి తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. నరసరావుపేట ఆస్పత్రిలో నాలుగో బిడ్డగా పుట్టిన శిశువును చూసుకోవాల్సిన ఆనంద్ అదే ఆస్పత్రిలో విగతజీవిగా శవగారానికి చేరాడు. భార్యను దగ్గరుండి చూసుకోవాల్సిన ఆనంద్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్రంగా రోదించారు. రామాంజి, ఆనంద్ దంపతులకు ఇప్పటికే తొమ్మిదేళ్ల అఖిల, ఏడేళ్ల అక్షయ, ఐదేళ్ల తరుణ్ ఉన్నారు. శనివారం తెల్లవారుజామున పుట్టిన శిశువు నాలుగో సంతానం. మృతునికి తల్లిదండ్రులతోపాటు ఇద్దరు సోదరులున్నారు. కూలి పని చేసుకుంటూ జీవన సాగిస్తుంటాడు. ఇదిలా ఉండగా పల్నాడు జిల్లాలో రహదారుల అధ్వానం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. జూలకల్లు వద్ద ఆనంద్ ప్రమాదానికి గురవడానికి రహదారి అధ్వానం కూడా మరో కారణం.

కెయులో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా విశ్వవిద్యా లయంలో పునాదుల దశలో ఆగిపోయిన బాలికల వసతి గృహం నిర్మాణ పనుల శనివారం పునః ప్రారంభమయ్యా యి. కెయూలో భవనాలు నిర్మాణ పనులను పర్యవేక్షించే బాధ్యతను తీసుకున్న ఏపి ఈ డబ్ల్యూ ఐ డి సి అధికారులతో పాటు సదరు నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ తో ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి చొరవ తీసుకుని చర్చించడం తో నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. బాలికల వసతి గహం కు సంభందించి బేస్మెంట్ లో మట్టి తోలకం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. అందుకోసం ప్రోక్లైనర్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా విశ్వవిద్యాలయం లోపలకు ప్రవేశించే మార్గం లో ఫుడ్ కోర్టు, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ ల కోసం నిర్మిస్తున్న భవనంలో గోడల నిర్మాణం కోసం కావలసిన సామాగ్రి సిద్ధం చేసిన కాంట్రాక్టర్ పెద్ద సంఖ్యలో కూలీలను ఏర్పాటు చేసి పనులను ప్రారంభించారు. నూతన సంవత్సరం లో అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి తెలిపారు.

ఫ్లైఓవర్ నిర్మించకుంటే ఉద్యమం

ప్రజాశక్తి - విజయవాడ

గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ప్రభుత్వం స్పం దించి, నిర్మాణా నికి అవస రమైన నిధులను విడుదల చేసి, పనులు ప్రారం భించాలని లేనట్లయితే ఉద్యమాన్ని ఉధతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు హెచ్చరించారు. గుణదల ప్రాంతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని కోరుతూ సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర జరిగింది. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. విజ్ఞాపన పత్రాలను పూర్తి చేశారు. ఫ్లైఓవర్ బ్రిడ్జీ సాధన కోసం మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజలను చైతన్య పరిచారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ...గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, తక్షణమే పనులు ప్రారంభించాలని కోరుతూ ఈనెల 26న నిర్వహించే మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గుణదల ఫ్లైఓవర్ నిర్మాణపు శిలాఫలకం వేసి 14 సంవత్సరాలు గడిచినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వ ఈ నాలుగున్నర సంవత్సరాలలో తట్టెడు మట్టి కూడా వేయని అసమర్ధ ప్రభుత్వం, చేతగాని శాసనసభ్యులు మల్లాది విష్ణు అని తీవ్రంగా మండిపడ్డారు. శిలాఫలకం వేసి 5360 రోజులు పూర్తయిందన్నారు. స్థానికులందరూ బ్రిడ్జి సాధనా కమిటీ ఏర్పాటు చేసుకున్నారన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఉద్యమ బాట చేపట్టారన్నారు. ఈ ఆందోళనకు సిపిఎం పూర్తి మద్దతును ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు షకీలా, గోవిందు, ఆదిబాబు, రవి, మల్లయ్య పాల్గొన్నారు.

ఎముకల సాంద్రతకు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ

మాట్లాడుతున్న డాక్టర్ ఎం.పావని

"శాశ్వతంగా బహిష్టులు ఆగిపోయిన మహిళల్లో ఎముకలు చాలా త్వరితంగా బొలుసుగా మారతాయని, ఎముకలు బొలుసుగా మారకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యం పదిలంగా ఉంటుంది" అని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎమ్. పావని పేర్కొన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె "ఎముకల బొలుసు వ్యాధి" అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ స్త్రీలల్లో శాశ్వతంగా బహిష్టులు ఆగిపోయిన పరిస్థితిని మెనోపాజ్ అంటారన్నారు. మెనోపాజ్ వచ్చిన స్త్రీలల్లో ఓవరీస్ సరిగ్గా పనిచేయడం మానేస్తాయని, దాని నుంచి ఉత్పత్తి అయ్యే ఈస్ట్రోజన్ హార్మోను బాగా తగ్గిపోతుందని, దాని వల్ల ఆస్టియోపోరోసిస్ పరిస్థితి నెలకొంటుందని అన్నారు. మెనోపాజ్ ఉన్న 50సంవత్సరాలు దాటినవారిలో ఎముకలు బొలుసుగా మారడం ఎక్కువన్నారు. ఈస్ట్రోజన్ హార్మోను లోపం వల్లనే కాల్షియం ఎముకలకి పటిష్టత చేకూర్చలేకపోతుందని అన్నారు. దానివల్ల ఎముకలు బొలుసుగా మారతాయన్నారు. దీంతోపాటు విటమిన్ డి లోపం కూడా కారణం అన్నారు. మెనోపాజ్ వచ్చిన మహిళ రోజూ కొంతసేపు ఎండలో నడవడం, వ్యాయామం చేయడం అవసరం అన్నారు. కాల్షియం ఎక్కువుగా ఉండే ఆహార పదార్థాలని తీసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ మారు వందన సమర్పణ చేశారు. సభలోని పలువురు ప్రశ్నలడిగి సందేహ నివృత్తి చేసుకున్నారు.

పండుగ సందర్భంగా స్పందన రద్దు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

జిల్లా కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం దసరా పండుగ దృష్ట్యా రద్దు చేశారు. ఈ మేరకు ఆయా కార్యాలయాల నుండి శనివారం వేర్వేరు ప్రకటనల ద్వారా తెలిపారు. ఈ విషయాన్ని కక్షిదారులు గమనించాలని తెలిపారు.

అడ్రస్ తెలియని వృద్ధురాలు

ప్రజాశక్తి-గుంటూరు సిటీ

అడ్రస్ తెలియక గుంటూరు నగరంలో తిరుగుతున్న విజయవాడకు చెందిన వృద్ధురాలిని స్థానికులు గుర్తించి నగరంపాలెం పోలీసులకు అప్పగించిన ఘటన శనివారం చోటుచేసుకుంది. సిఐ హైమారావు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ సిటీకి చెందిన వృద్ధురాలు మారంరెడ్డి నరసమ్మ (80) నగరంలోని రాణిగారితోటకు వచ్చింది. అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలో తెలియక తిరుగుతున్న ఆమెను వెంకటరమణ కాలనీలో స్థానికులు గుర్తించి, పోలీస్‌స్టేషన్లో అప్పగించారు. వృద్ధురాలికి సంబంధించిన వివరాలు తెలిస్తే 8688831336.0863 2234047 నంబర్లలో సంప్రదించాలని సిఐ కోరారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

24 నుండి చెస్ ర్యాంకింగ్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ)

విజయవాడ చెస్ అసోసియేషన్ - ఆంధ్ర చెస్ అసోసియేషన్ సహకారంలో ఈనెల 24వ తేదీన నగరంలోని అమ్మన ఎస్టేట్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలను నిర్వహించనున్నట్లు విజయవాడ చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు డాక్టర్ ఎం.డి.అక్బర్‌భాషా,మందుల రాజీవ్ తెలిపారు. గవర్నరుపేటలోని అమ్మన ఎస్టేట్‌లో గల చెస్ అసోసియేషన్ నందు శనివారం చెస్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. పోటీలు అండర్ -6, అండర్ -8, అండర్ -10, అండర్ -12, అండర్ -14, అండర్ -16 విభాగాలలో పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ పోటీలకు అన్ని జిల్లాల నుండి సుమారు 200 మందికిపైగా క్రీడాకారులు పాల్గొంటారన్నారు.

క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభం

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాపర్టీ షో ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

నిర్మాణ రంగానికి సంబంధించి బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. విజయవాడ క్రెడాయ్ (కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ అథారిటీ) విజయవాడ ఛాప్టర్ ఆధ్వర్యంలో నగరంలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన ప్రాపర్టీ షోను శనివారం ఉదయం మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా పట్టణీకరణ, పట్టణాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు నేడు ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కావాలని కోరుకుంటున్నారని అటువంటి సొంత ఇంటి నిర్మాణానికి క్రెడాయ్ వంటి సంస్థలు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్మాణాలను కట్టించి అందిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ సొంత ఇంటికి అందించాలనే లక్ష్యంతో క్రెడాయ్ సంస్థ బిల్డర్లు, రియల్ ఎస్టేట్ సంస్థలను ఒకే చోటకు తీసుకువచ్చి ప్రాపర్టీ షో నిర్వహించి అందరికీ సహకారం అందిస్తుందన్నారు. అంతేకాకుండా బ్యాంకులు కూడా స్టాల్స్‌ను ఏర్పాటుచేసి ఇల్లును కావాలనుకునే వారికి లోన్ సదుపాయం కూడా కల్పిస్తుందని ఈ సందర్భంగా క్రెడాయ్ విజయవాడ ఛాప్టర్ బృందానికి అభినందనలు తెలిపారు. క్రెడాయ్ సంస్థ తన దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చిందని వాటిని పరిష్కరిస్తానని అన్నారు. క్రెడాయ్ నేషనల్ జనరల్ సెక్రటరీ జి.రామిరెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 230 నగరాల్లో, 21 రాష్ట్రాల్లో, 13500 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రతి ఏటా నేషనల్ లెవన్‌లో అంతర్జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని గత ఏడాది ఈజిప్టులో నిర్వహించామని మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విజయవాడ తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్, క్రెడాయ్ ఎపి అధ్యక్షులు వై.వి.రమణారావు, క్రెడాయ్ ఎపి జనరల్ సెక్రటరీ బాయన శ్రీనివాస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం మనీష్ కుమార్, కె.రమేష్ అంకినీడు పాల్గొనగా తొలుత క్రెడాయ్ విజయవాడ ఛాప్టర్ అధ్యక్షులు దాసరి రాంబాబు స్వాగతం పలుకగా విజయవాడ ఛాప్టర్ కార్యదర్శి వి.శ్రీదర్, తుమ్మల వంశీకృష్ణ, సాయిరాం పాల్గొన్నారు.

ప్రాపర్టీ షోను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్, అవినాష్

ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో నివాళులర్పిస్తున్న అధికారులు

పొన్నూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న సంస్మరణ దినోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లో శనివారం పోలీసుల అమరవీరుల దినోత్సవ కార్యక్రమం బెటాలియన్ అధికారి కె.ఎస్.ఎస్.వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ముందుగా పోలీసు వందనం స్వీకరించి అమర వీరులకి నివాళు లు అర్పించారు. అనంతరం అమరవీరుల భార్యలకు సన్మానం చేశారు. దేశంలో శాంతి భద్రతలు కాపాడుతూ అమరులైన పోలీసులను స్మరించుకోవటం గర్వంగా ఉందని సుబ్బారెడ్డి అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండ్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ ర్యాలీ పట్టణంలో నిర్వహించారు. డిఎస్పీ బి.జనార్ధనరావు ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని నివాళులర్పించారు. స్థానిక గాంధీచౌక్ నుంచి మార్కెట్ వంతెన వరకూ ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్రాధాన్యతను, ఆ సందర్భంగా నిర్వహించే కార్యక్రమ వివరాలను డిఎస్పీ వెల్లడించారు. ర్యాలీలో మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ ఎం.హరిప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

ఖాకీ దుస్తులు ధరించిన పోలీసులకు సమాజమే కుటుంబం లాంటిదని జన్మభూమిని మించిన దేవాలయం, దేశమాతను మించిన దైవం పోలీసులకు ఉండదని ఎస్ఐ శామ్యూల్ రాజీవ్ కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తొలుత పోలీ సులకు సలాం పోస్టర్‌ను ఆవిష్కరించారు అనంతరం స్టేషన్ ఆవరణలో పలువురుతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21 నుంచి ఈ సంస్మారణ దినోత్సవం నిర్వహించి విధి నిర్వహణలో అమరులైన పోలీ సుల త్యాగాలను గుర్తు చేసుకోవడం దేశానికి గర్వకారణ మన్నారు సలాం పోలీస్ పోస్టర్‌ను ఎస్ఐ ఆవిష్కరించారు కార్యక్రమంలో ఏఎస్ఐ హనుమంతరావు, విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు, కర్నాటి కోటయ్య, పూజల వెంకటేశ్వర్లు, గాదే లూర్తు మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అర్బన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరిగింది. తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగం పరి రక్షణ కోసం ప్రాణ త్యాగంతో సమాజానికి బంగారు బాటలు వేసిన పోలీస్ అమరులు నేటి సమాజానికి ఆదర్శ నీయు లని కొనియాడారు. సీఐ అల్తాఫ్ హుస్సేన్ తో పాటు పోలీస్ సిబ్బంది, నాయకులు నివాళులర్పించారు.

తెనాలిలో ర్యాలీలో ఎమ్మెల్యేతో పాటు డిఎస్పీ, ఇన్‌చార్జి చైర్మన్

హత్యకు పాల్పడ్డ నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - గుంటూరు సిటి

ఈ నెల 18న రైల్వే స్టేషన్ రోడ్ లో గల న్యూ అజంతా లాడ్జి ముందు యువకుడిని రాయితో కొట్టి హత్య చేసిన వ్యక్తిని శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కొత్తపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి మృతిగా పోలీసులు పేపర్లకు ఇచ్చిన ప్రకటన చూసి మృతి చెందిన యువకుడు విజయవాడ, కృష్ణలంకకు చెందిన సుబ్రమని రాజాగా అతని బంధువులు గుర్తించి, కొత్తపేట పోలీసులు ఆశ్రయించారు. రాజా చిన్నప్పుటి నుండి చెడు వ్యసనాలకు బానిసైఇంటి నుండి వెళ్లిపోయి గుంటూరు రైల్వే స్టేషన్ చుట్టుపక్కల రోడ్లపై ఉంటున్నట్లు తెలిసింది. అతడ్ని రాయితో కొట్టి చంపిన వ్యక్తి నూజెండ్ల మండలం రాముడుపాలెంకు చెందిన ఉల్లి గుణ శేఖర్ గా పోలీసులు గుర్తించారు. నిందితుడిని శనివారం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించింది.

బడుగు వికాసం పారిశ్రామిక విధానంపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు సిటి: అవర్ స్టేట్ అవర్ లీడర్ వైయస్సార్ ఇంట లెక్చువల్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు గుండ్లమడుగు శాంత మూర్తి ఆధ్వర్యంలో బడుగు బలహీవర్గాల అభ్యున్నతికి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ జగనన్న బడుగు వికా సం పారిశ్రామిక విధానం పై అవగాహన కార్యక్రమని నగరంలోని సిందురి హెూటల్ లో శనివారం నిర్వ హిం చారు. అతిథిగా ఎం. శ్రీని వాసరావు హాజరయ్యారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలలో ఉన్న నిరుద్యోగ యువతకి స్వయం ఉపాధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఎలా వినియోగించు కోవాలో శాంత తెలిపారు. అజయ్ కిశోర్ గుంటూరు జిడిసి బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, గుంటూరు.

ఓ.యస్. 687/2014

బిట్వీన్ :

తోట లక్ష్మణరావు ...వాది

మరియు

మంత్రవాది సీతామనోహరం (లేటు)

మరియు ఇతరులు ... ప్రతివాదులు

టు,

D3) మంత్రవాది ప్రతిభ, తండ్రి : ప్రభాకరరావు (లేటు), కేరాఫ్ మంత్రవాది సంగమేశ్వర్, డోర్ నెం. 34/బి, సత్యనారాయణస్వామి దేవాలయం వీధి, రవీంద్రనగర్, పట్టాభిపురం, గుంటూరు.

... డిఫెండెంట్ నెం.3

పైన పేర్కొన్న దావాలో గౌరవనీయులైన కోర్టువారు మీకు సమన్లు అనేకమార్లు ఇచ్చినప్పటికినీ మీరు తీసుకోక పోయినందున పేపరు ప్రకటన ద్వారా 03-10-2023న నోటీసు ఆర్డరు వేసియున్నారు. మీరు స్వయంగా గానీ, లేదా మీ ప్లీడరుగారి ద్వారా 03-11-2023 గౌరవనీయులైన రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు హాజరు కావాల్సివుంది. లేని యెడల మీ పరోక్షంగా తీర్మానం చేయబడుతుందని తెలియ జేయడమైనది.

వాయిదాతేది : 03-11-2023

కె.వరప్రసాద్,
వాది తరఫు అడ్వకేట్, గుంటూరు.
సెల్ : 7893862499

ఒరిజినల్ పంపిణీ దస్తావేజు పోయినది

గుంటూరు రూరల్ మండలం నల్లపాడు కాపురస్తులైన చల్లా తేజస్విని తండ్రి రామకృష్ణారెడ్డి గారికి చెందిన పంపిణీ దస్తావేజు నెంబర్ 483/2003 నల్లపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో రిజిస్టర్ అయినది. నల్లపాడు ఇంటి దగ్గర నుంచి నల్లపాడు సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం బండిమీద వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పంపిణీ దస్తావేజు ఉన్న సంచి జారిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు

చల్లా తేజస్విని
రోడ్ నెంబర్1-31
బొడ్రాయి సెంటర్, నల్లపాడు
సెల్:9440791038

దస్తావేజులు పోయినవి

గుంటూరుజిల్లా, దుగ్గిరాల మండలం, పెదపాలెం గ్రామ కాపురస్తురాలు షేక్ ఖుద్దూస్ గారి భార్య షేక్ వహిద అయిన నేను నాకు చెందిన గుంటూరుజిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రారు పరిధిలో వున్న తాడేపల్లి మండలం, తాడేపల్లి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన తాడేపల్లి గ్రామ రీ సర్వే నెం.90/3రులో నిర్మించిన హైవేటవర్స్ అపార్ట్‌మెంట్‌లోని 2వ ఫ్లోర్, ప్లాటు నెం.4రు డబుల్ బెడ్‌రూమ్ ప్లాటుకు చెందిన ద.నెం. 2208/2022రునకు లింకు దస్తావేజు అయిన ద.నెం. 2039/2000రు గల ఒరిజినల్ దస్తావేజును నేను ది.21-10-2023వ తేదీన దుగ్గిరాల సెంటర్‌లో జిరాక్స్ తీయించుకొని మావూరు బస్సు ఎక్కుతున్న సమయంలో సదరు లింకు ఒరిజినల్ దస్తావేజులు పడి పోయినవి. కావున సదరు లింకు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై తెలిపిన అడ్రస్‌లో కాని లేదా 9160547811 రుకు తెలియజేసిన తగిన పారితోషికం ఇవ్వబడును.

తేది : 21-10-2023

ఇట్లు
షేక్ వహిద, పెదపాలెం
సెల్ : 9160547811

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

నా క్లయింటు అయిన గుంటూరుజిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామ కాపురస్తురాలైన చల్లపల్లి రాజేంద్రప్రసాద్ గారి భార్య సంగీత సంజాయిషీ పొంది ఇచ్చుచున్న పేపర్ పబ్లికేషన్. నా క్లయింటు గుంటూరు నుండి నంబూరు గ్రామమునకు 5-9-2023 తేదీన ఆటోలో వెళ్ళుచుండగా పెదకాకాని సెంటర్‌లో తన వద్ద ఉన్న బ్యాగ్‌ను పోగొట్టుకున్నది. అట్టబ్యాగులో మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, 1వ పుస్తకం, 550 వాల్యూం, 259 టు 262 పుటలలో డాక్యుమెంటు నెం. 419/79 రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా వారికి నంబూరు గ్రామంలో 0.479బి2, బిలో య.0.05 సెంట్లు గల ఒరిజినల్ డాక్యుమెంటు పోగొట్టుకొని వున్నారు. ఈ డాక్యుమెంటు ఎవరికన్నా దొరికితే నాకు గానీ, నా క్లయింటునకు గానీ, సంబంధిత పోలీస్‌స్టేషన్‌లోగానీ అందించవలసినదిగా తెలియపరచటమైనది.

కె.కుటుంబరావు,
అడ్వకేట్, తెనాలి.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT : BAPATLA.

I.A.NO.173 / 2023

IN

O.S.85 /2013.

Between:

Ponugupati Srinivasa Rao, Nageswara Rao, age 52 years, Hindu, working as Loco Pilot (Mail / Express). S. C. Railways, Khazipet, Warangal District, within the jurisdiction of JCJC Warangal

.... Petitioner / Plaintiff.

And

1)Potharlanka Vekata Ratna Kumari, W/o Siva Sai Prasad,age 59 years, Hindu, Housewife, R/o, Itha Nagar,Tenali, Tenali ,J CJC. 2)Ponugupati @ Valiveti Vijaya lakshmi, W/o Valiveti Jaya Prasad, age 47 years, Hindu, Secondary Grade Teacher, R/o, Door No: 4-1-17, SNP Agraharam, Bapatla, Bapatla JC JC.

.... Respondents / Defendants.

ఈ నెంబరు దావాలో ప్రతివాదులు/ రెస్పాండెంట్స్ తాలుకు లోగడ ప్లీడరు గారు చేజర్ల వెంకట్రావు గారు కరోనా వల్ల మరణించియున్నారు. ఆ తరువాత ప్రతివాదులు ప్లీడరు గారిని పెట్టుకోలేదు. వాది **Document Petition** దాఖలు చేసుకొని యున్నారు. **I.A.No.173/2023 Petition** లో రెస్పాండెంట్స్ **Notice** నిమిత్తం ది. 30-10-2023 నకు వాయిదా అయియున్నది. మీరు ఆరోజు ఉదయం 10-30 గంటలకు స్వయముగ గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మిమ్మల్ని **Expartee** చేసి పరోక్షముగ తీర్మానించబడును.

వాయిదా తేది : 30-10-2023

ఇట్లు
పిటీషనరు/ వాది తరపు అడ్వకేట్.
విన్నకోట సత్య ప్రసాద్.
అడ్వకేట్,బాపట్ల.

ప్రకటన

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి

O.S.451/2021

Between:-

Indian Bank rep by its Manager
Narasaraopet, Narasaraopet Branch
...Plaintiff

Vs

Syed Isha D/o Late Dr.Syed Khasim Bude and Others ...Defendants

(1)Syed Isha D/o Dr.Syed Khasim Bude
(2)Syed Simran D/o Dr.Syed Khasim Bude
(3)Syed Hafeez S/o Dr.Syed Khasim Bude
(4)Syed Razia W/o Dr.Syed Khasim Bude

All are residing at 12-13-17/3, 60 feet Road, Prakash Nagar, Narasaraopet, Palnadu Dt.

పై నెంబరు గల దావాలో వాది అయిన బ్యాంక్ వారు మీ అందరిపైన దావా పరిహారం నిమిత్తం పై కోర్టులో దావా వేసినారు. పై నెంబరు గల దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు కావాలని తీసుకొనక పోవుటచేత మీకు ఈ దావా నోటీసులు పంపునిమిత్తం శ్రీ కోర్టువారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసులు జారీ చేయమని ఆర్డరు వేసినారు. కనుక మీరు 15-11-2023 వాయిదా నాడు మీరు కాని, మీ వకీలు ద్వారా కాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మిమ్మల్ని పరోక్షముగా తీర్మానింపబడును.

ఉదయం:10:30 ని॥లకు

వాయిదా:15-11-2023

కోర్టువారి ఉత్తర్వులతో

G.Sudheer Kumar,
Advocate,
12-7-10, Prakash Nagar,
Narasaraopet, Palnadu Dt

ప్రకటన

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి

O.S.450/2021

Between:-

Indian Bank rep by its Manager
Narasaraopet, Narasaraopet Branch
...Plaintiff

Vs

Syed Isha D/o Late Dr.Syed Khasim Bude and Others ...Defendants

(1)Syed Isha D/o Dr.Syed Khasim Bude
(2)Syed Simran D/o Dr.Syed Khasim Bude
(3)Syed Hafeez S/o Dr.Syed Khasim Bude
(4)Syed Razia W/o Dr.Syed Khasim Bude

All are residing at 12-13-17/3, 60 feet Road, Prakash Nagar, Narasaraopet, Palnadu Dt.

5.Syed Pathan Mohan S/o Nagool Meera D.No.9-50, Main Road, R/o Kothapalli(v), Rompicharla(M), Narasaraopet(T), Palnadu (Dt)

పై నెంబరు గల దావాలో వాది అయిన బ్యాంక్ వారు మీ అందరిపైన దావా పరిహారం నిమిత్తం పై కోర్టులో దావా వేసినారు. పై నెంబరు గల దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు కావాలని తీసుకొనక పోవుటచేత మీకు ఈ దావా నోటీసులు పంపునిమిత్తం శ్రీ కోర్టువారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసులు జారీ చేయమని ఆర్డరు వేసినారు. కనుక మీరు 15-11-2023 వాయిదా నాడు మీరు కాని, మీ వకీలు ద్వారా కాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మిమ్మల్ని పరోక్షముగా తీర్మానింపబడును.

ఉదయం:10:30 ని॥లకు

వాయిదా:15-11-2023

కోర్టువారి ఉత్తర్వులతో

G.Sudheer Kumar,
Advocate,
12-7-10, Prakash Nagar,
Narasaraopet, Palnadu Dt

GURAZALA NAGAR PANCHAYAT

E - Procurement Notice

Tender Notice No. : GZL/GGMP/2023-24/JA, Dt.21-10-2023

1.GGMP Grant No. of Works/Value	26 No / Rs. 94.14 lakhs
2.Bid Document Download Starting Date & Time	21-10-2023 at 03.50 P.M
3.Bid Document Download End Date & Time	27-10-2023 at 03:55 P.M
4.Bid Submission Closing Date & Time	27-10-2023 at 04:00 P.M
5.Commercial Bid Opening Date & Time	27-10-2023 at 04:01 P.M

E-Tender Website : http//tender.apeprocurement.gov.in/
E-Mail ID for clarifications / Communication npgurazala@gmail.com

Sd/-A.M.Srinivasa Rao, Commissioner,
Gurazala Nagar Panchayat: GURAZALA

చాగంటివారిపాలెంలో మాట్లాడుతున్న పోరుయాత్ర బృందం

రబీకైనా నీరివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుయాత్ర ఏడో రోజుకు చేరింది. శుక్రవారం యాత్ర ముప్పాళ్ల, చాగంటివారిపాలెం గ్రామాల్లో కొనసాగింది. ఆయా గ్రామాల్లో స్థానికులను నాయకులు కలిసి సమస్యలను తెలుసుకోగా పలువురు సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడుతూ కనీసం రబీ పంటలకైనా సాగునీరు విడుదల చేస్తే మొక్కజొన్న రైతులు గట్టెక్కుతారని అన్నారు. ముప్పాళ్ల పోలీసుస్టేషన్ వెనుక నుండి రైతులు పొలాలకు వెళ్లే డొంక వర్షాలు పడితే అధ్వానంగా మారుతోందని, గ్రావెల్ పోయాలని స్థానికులు కోరారు. కార్యక్రమంలో జి.జాలయ్య, కె.సాంబశివరావు, కె.ప్రభాకర్, ఎన్.సాంబశివరావు, ఐ.లింగయ్య, శ్రీను, ఎం.వెంకటరెడ్డి, కె.నాగేశ్వరరావు, పి.సైదాఖాన్, సిహెచ్.నాగమల్లేశ్వరరావు, ఐ.సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, టి.బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గురుశంకర్‌ను సత్కరిస్తున్న జనసేన నాయకులు

అథ్లెట్‌కు సత్కారం

ప్రజాశక్తి - వినుకొండ

సౌత్ జోన్ 34వ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పరుగు పందెంలో నూజెండ్ల మండలం, ముక్కెళ్లపాడు యువకుడు చంద్ర గురుశంకర్ ప్రతిభ చూపాడు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సౌత్‌జోన్ 400 మీటర్ల రిలే పరుగు పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరుపున పోటీ పడిన గురుశంకర్ ద్వితీయ స్థానం సాధించాడు. చంద్ర గురుశంకర్‌ను నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొంజేటి నాగశ్రీను ఆ పార్టీ కార్యాలయంలో శనివారం సత్కరించి ఆర్థిక ప్రోత్సాహం అందించారు.

అమర జవానుకు పోలీసుల నివాళి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిఆర్‌పిఎఫ్ జవాన్ విగ్రహానికి పోలీసులు శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సత్తెనపల్లి మండలం గుడిపూడిలో అమర్ జవాన్ శాఖమూరి మురళీకృష్ణ విగ్రహానికి రూరల్ ఎస్ఐ అమినుద్దీన్ పూలమాలలు వేశారు. ఎఎస్ఐ కరిముల్లా, జువాన్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పండగ సందడిపై కరువు కోరలు

- పంటలేయక రైతులు, పనుల్లేక కూలీలు విలవిల
- గ్రామీణులను ఆర్థిక దుస్థితిలోకి నెట్టిన వర్షాభావం
- పని దినాలు తగ్గడంతోపాటు దినసరి కూలి మొత్తంలోనూ కోతలు

ఒప్పిచర్లలో ఖాళీగా ఉన్న పొలాలు

పేటసన్నిగండ్లలో కొంత సాగై కొంత ఖాళీగా ఉన్న పొలాలు

కనిపించని చినుకు తడి గ్రామాల్లో దసరా సండిని దూరం చేసింది.. నీరందని కారణంగా పొలాలకు సాగు నోచక రైతులు ఆర్థికంగా నష్టాలను ఎదుర్కొంటుండగా వ్యవసాయ పనులే ఆధారంగా బతికే కూలీలకు పనుల్లేక దినదిన గండగా పరిస్థితి మారింది. పండగ వేళల్లో చుట్టాలు వస్తే వారికి అతిథి మర్యాదలూ చేసే స్తోమతనూ గ్రామీణులు కోల్పోయారు.. ఎక్కడెక్కడో చదువుకుంటూ పండగ పూట ఊళ్లకు వచ్చే తమ బిడ్డలకు కొత్త దుస్తులు కొనాలన్నా అప్పులకేసి చూడాల్సిన దుస్థితిలో తల్లిదండ్రులున్నారు.. మొత్తంగా దసరా సందర్భంగా ఘనంగా వేడుకలు అటుంచి సంతృప్తిగా తిండి తినగలిగితే చాలు.. అనుకునే దశలో సామాన్యుల జీవితాలున్నాయి..

ప్రజాశక్తి - కారంపూడి

కారంపూడి మండలంలో సుమారు 45 వేల ఎకరాల సాగు భూమి ఉంది. పొలాలకు నీరు విడుదల చేయకపోవడం, వర్షాలు సరిగా లేకపోవడం తదితర కారణాలతో సగానికిపైగా పొలాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఒకప్పుడు వరి పైరుతో కళకళలాడిన పొలాలు నేడు బీడుపడి మేకలకుతో నిండి ఉన్నాయి. సాగైన పొలాల్లోనూ పత్తి, మిర్చి పైరు ఎక్కువ కాగా, అక్కడక్కడా కంది, వరి, దోస తదితర పైర్లేశారు. ఈ పైర్లన్నీ ప్రస్తుతం నీటి ఎద్దడిని ఎదుర్కొంటూ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. మరోవైపు సగం పొలాలు ఖాళీగా ఉండడం, ఉన్న పొలాల్లోనూ పెద్దగా పనుల్లేకపోవడంతో వ్యవసాయ కూలీల ఉపాధికి తీవ్రంగా గండి పడింది. మొత్తం కూలీల్లో సగం మందికి కూడా పనులు దొరకడం లేదు. కలుపులు తీయడం, మందు చల్లడం, నర్సరీల్లో కలుపు ఏరడం తదితర పరిమిత పనులు మాత్రమే కూలీలకు దొరుకుతున్నాయి. మరోవైపు

కారంపూడి మండలం పేటసన్నిగండ్లలో ఒకప్పుడు వరి సాగైన పొలం ఇప్పుడు బీడుగా మారడంతో మేత మేస్తున్న మేకలు

కారంపూడి మండలం పేటసన్నిగండ్లలో ఒకప్పుడు వరి సాగైన పొలం ఇప్పుడు బీడుగా మారడంతో మేత మేస్తున్న మేకలు

గతంలో రూ.300 వచ్చే కూలి ఇప్పుడు రూ.200-250కు మించి దక్కడం లేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇతర పనులకు వెళ్దామనుకున్నా ప్రధానంగా ఉపాధి కల్పించే భవన నిర్మాణ రంగమూ కుంటుపడింది.

ఈ నేపథ్యంలో గ్రామాల్లో పండగ వాతావరణం పెద్దగా కనిపించడం లేదు. పిండి వంటలు చేసుకోవడం, కొత్త వస్త్రాలు కొనుక్కోవడం వంటివి ఉద్యోగులు ఉన్న కుటుంబాలు, ఆర్థికంగా స్థితిమంతులైన వారికే పరిమితమయ్యాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పండగ వేళల్లో 70 శాతానికి పైగా వ్యాపారం పడిపోయిందని ఓ వస్త్ర దుకాణం నిర్వాహకుడు చెప్పగా సరుకుల అమ్మకాలూ సరిగా లేవని కిరాణా దుకాణ నిర్వాహకుడు తెలిపారు.

గ్రామాల్లో కరువు ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నా ఉపాధి హామీ పనులు మాత్రం చేయించడం లేదు. పనులు గుర్తింపు కోసం ఇటీవలే అధికారులు సమీక్షించారు. పనులు గుర్తించడం, కూలీలకు పనులు కల్పించడం తదితర ప్రక్రియ ఇప్పట్లో అయ్యేలా లేవు. వచ్చే నెలలో గ్రామ సభలు నిర్వహించి పనులు గుర్తిస్తామని ఉపాధి హామీ ఎపిఒ చెబుతున్నారు. అయితే జాబ్ కార్డు ఉండి 100 రోజుల పని దినాలు పూర్తి చేసుకోని వారుంటే తమను సంప్రదిస్తే పనులు కల్పిస్తామని అంటున్నారు. మొత్తంగా పేదలైన కూలీలు, కౌలురైతులు అధికంగా ఉన్న కారంపూడి మండలంలో దసర సందడిపై కరువు కోరలు చాచుకున్నాయి. చెడుపై మంచి గెలిచిన రోజును దసరాగా నిర్వహించుకునే సందర్భమైనా కరువుపై విజయం సాధించే సూచనలు మాత్రం పల్లె సీమల్లో కనిపించడం లేదు.

డిసెంబర్‌లో పల్నాడు బాలోత్సవాలు

నిర్వహణపై సన్నాహక సమావేశం - ఆక్స్‌ఫర్డ్ రాజారెడ్డి అధ్యక్షులుగా కమిటీ ఎన్నిక

సమావేశంలో మాట్లాడుతున్న బాలోత్సవాల కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

డిసెంబర్ 8, 9 తేదీల్లో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరగనున్న పల్నాడు బాలోత్సవాలు నిర్వహణకు సన్నాహక సమావేశం నరసరావుపేటలోని శ్రీకృష్ణ చైతన్య స్కూల్ ప్రాంగణంలో శనివారం జరిగింది. సమావేశానికి ఆక్స్‌ఫర్డ్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ రాజారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు యు.వి.రామరాజు మాట్లాడుతూ బాలల్లోని సృజనాత్మక అంశాలను వెలికి తీయటానికి బాలోత్సవాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది 70 కేంద్రాల్లో బాలోత్సవాలు జరుగుతున్నాయని, వివిధ కేంద్రాల్లో జరిగిన బాలోత్సవ అనుభవాలను ఆయన వివరించారు. నరసరావుపేటలో బాలోత్సవాల నిర్వహణకు ముందుకొచ్చిన వారిని అభినందించారు. బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు మాట్లాడుతూ డిసెంబర్ 8, 9 తేదీల్లో 30 రకాల అకాడమిక్, కల్చరల్ ఈవెంట్స్‌పై జిల్లా స్థాయిలో అంతర్ పాఠశాలల సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటి నిర్వహణకు ఎమ్మెస్సార్‌కె ప్రసాద్ గౌరవ అధ్యక్షులుగా, రాజారెడ్డి అధ్యక్షులుగా 60 మంది పట్టణ ప్రముఖులతో ఆహ్వాన సంఘం ఏర్పడినట్లు ప్రకటించారు. పోటీలు నిర్వహిస్తున్న 30 రకాల ఈవెంట్స్‌లోనూ సబ్ జూనియర్, జూనియర్స్, సీనియర్లకు మూడు విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ బాలోత్సవాల పిల్లల పండుగను పిఎన్‌సి అండ్ కెఆర్ కళాశాల ఆవరణలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. పోటీల విధివిధానాలను షేక్ మహమ్మద్ గౌస్ వివరించారు. బాలోత్సవ కమిటీ నిర్వహించదలచిన 30 రకాల ఈవెంట్లకు 30 మంది ఆర్గనైజర్లను ఈ సందర్భంగా నియమించారు. సమావేశంలో బాల ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు ఎమ్మెస్సార్‌కె ప్రసాద్, పల్నాడు విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, తిరుమల లక్ష్మి, పద్మ, జహీర్నిశ, సుజాత, హనుమయ్య, జి.శ్రీనివాసరావు, బాజీ, అబ్దుల్ సత్తార్, డాన్స్ మాస్టర్ వెంకట్, పల్నాడు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

రెంటచింతలకు ఐర్లాండ్ దేశస్తులు

ప్రజాశక్తి - రెంటచింతల : తాగునీటి అవసరాల కోసం రెంటచింతల మూడు, పాలువాయిలో ఒక బోరును డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ పూర్ ద్వారా ఏర్పాటు చేశారు. వీటిని సంస్థ తరుపున ఐర్లాండ్ దేశానికి చెందిన సీమస్ మిలాయి, టెర్రో మేరా, జాన్ మెక్ లారెన్‌తో సంస్థ అధ్యక్షులు థామసమ్మ శనివారం పరిశీలించారు. వారికి గ్రామస్తులు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలపడంతోపాటు సత్కరించారు.

హై లెవెల్ ఛానల్ పనులు వెంటనే పూర్తి చేయాలి

రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానం

25న దుగ్గిరాల జలవనరుల కార్యాలయం వద్ద ధర్నా

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకర్

ప్రజాశక్తి - దుగ్గిరాల

హై లెవెల్ ఛానల్ పనులు పూర్తిచేసి వెంటనే పంట పొలాలకు సాగునీరు అందించాలని హై లెవెల్ ఛానల్ పోరాట కమిటీ తీర్మానించింది. మండల కేంద్రం దుగ్గిరాలలోని టర్మరిక్ అసోసియేషన్ హాలులో శనివారం జరిగిన వివిధ పార్టీల నాయకులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ మేరకు ఈనెల 25వ తేదీన దుగ్గిరాల జలవన రుల శాఖ కార్యాలయం వద్ద రైతులను సమీకరించి ధర్నా చేస్తామని హెచ్చరించారు . రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని 2017 లో ప్రారంభించిన హై లెవెల్ ఛానల్ పనులు కేవలం 80 శాతం మాత్రమే పూర్తయ్యాయి అన్నారు. కోటి 30 లక్షల రూపాయలు కాంట్రాక్టర్కు చెల్లించినట్లయితే పని పూర్తి చేస్తాం అంటున్నారు తక్షణమే స్పందించి కాంట్రాక్టుకు డబ్బు చెల్లించినట్లయితే పనులు పూర్తిచేసి పంట పొలాలకు నీరు అందిస్తారు అన్నారు. జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే భూములు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. పోరాట కమిటీ కన్వీనర్ ములక శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నీరు వధా చేసింది ప్రస్తుతం నీరు లేక డెల్టా ఎండుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గూడూరు వెంకటరావు బొంతు శివసామిరెడ్డి వాసిరెడ్డి శ్రీనివాసరావు జనసేన పార్టీకి చెందిన చందు శ్రీరాములు పసుపులేటి శ్రీనివాస రావు సిపిఐ కి చెందిన యార్లగడ్డ వెంకటేశ్వరావు మండల నాయకులు ఎన్ యోగేశ్వరరావ్ వై బ్రహ్మేశ్వర రావు బి అమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్ ట్రైల్ ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

తెనాలి రోడ్డు పంపింగ్ స్కీం వద్ద నూతనంగా నిర్మించిన మెహబూబ్ షంషేర్ ఖాన్ స్విమ్మింగ్ పూల్ ట్రైల్ శనివారం ప్రారంభమైంది. స్విమ్మింగ్ పూల్ లో ఉత్సాహంగా చిన్నారుల నుండి వద్ధుల వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న నగరపాలక సంస్థ స్థలాల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి, జిల్లా అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, ఎండి ఫిరోజ్, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

నేడు హ్యాపీ సండే

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి సుందరయ్యనగర్‌లోని మానససరోవరంలో ఆదివారం జరిగే హ్యాపీ సండే కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన ప్రజా కవి జయరాజు హాజరవుతారని పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వాహకులు కె.రామిరెడ్డి తెలిపారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన మిత్రులు అందరూ పాల్గొనాలని కోరారు. జయరాజు వరంగల్ జిల్లాలో వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా జరిగిన కార్మికోద్యమంలో పాల్గొన్నారని చెప్పారు.

ప్రత్యేక లోక్ అదాలత్‌లో 86 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

ఒకట అదనపు జిల్లా జడ్డి, ఇన్‌ఛార్జి జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్ రాజగోపాల్‌రావు ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న ఎల్ఎఒపి, ఎంవిఒపి కేసులను పరిష్కరించారు. 86 ఎంవిఒపి కేసులు పరిష్కరించారు. దీనిద్వారా కక్షిదారులకు రూ.6 కోట్ల 10 లక్షల 48 వేల నష్టపరిహారాన్ని దక్కింది. అదాలత్ నిర్వహణకు సహకరించిన వారికి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి ఎఅనిత ధన్యవాదాలు తెలిపారు.

జిల్లాన్యాయ సేవాధికార సంస్థలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

ఒకట అదనపు జిల్లా జడ్డి, ఇన్‌ఛార్జి జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్ రాజగోపాల్‌రావు ఆధ్వర్యంలో స్థానిక న్యాయ సేవ సదన్‌లో లీగల్ అవేర్నెస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, స్వాతి మహిళా సంఘ్ బెంగళూర్ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో జడ్జి సిహెచ్ రాజగోపాల రావు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాలను, పోలీసుల బాధ్యతలను, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్ సభ్యుల హక్కులను వివరించారు. లోక్ అదాలత్‌లో కక్షిదారులు సత్వర న్యాయం పొందుతారని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన సలహాలు, పలు చట్టాల గురించి కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్ సభ్యులకు ప్యానెల్ లాయర్ కట్టా కాళిదాసు వివరించారు. న్యాయ సేవాధికార చట్టం గురించి ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి ఎ.అనిత వివరించారు. కార్యక్రమంలో ప్యానెల్ లాయర్లు, పోలీసు అధికారులు, మధుసూదనరావు, సత్యనారాయణ, పరి నాయుడు, జి.నవీన్ కుమార్, లా విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ప్రతిరోజు ఈ ఆసుపత్రికి 150 మంది రోగులు వస్తున్నారని చెప్పారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సురేష్, సిబ్బంది భాగ్యశ్రీ, గాయత్రి, షరీఫ్, బాలకుమారి, సురేష్ పాల్గొన్నారు.

నేడు భవన నిర్మాణ కార్మిక సంఘం గుంటూరు తూర్పు కమిటీ మహాసభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంజీవయ్య నగర్ హైస్కూలు వద్ద గల భవన నిర్మాణ కార్మికుల సంఘం జోనల్ ఆఫీసులో నేడు నిర్వహిస్తున్న సంఘం గుంటూరు తూర్పు కమిటీ మహాసభను విజయవంతం చేయాలని సిఐటియు గుంటూరు తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 నుంచి భవన నిర్మాణ కార్మికులు ఇసుక పాలసీతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత రెండు నెలల నుంచి సిమెంటు, ఇనుము, కంకర, మట్టి మొదలైన మెటీరియల్ రేట్లు పెరగటం వల్ల నిర్మాణదారులు, నిర్మాణాలు చేయటానికి సంకోచిస్తున్నారని, దీనివలన భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి తగ్గుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని విశాఖకు తరలించే ప్రభుత్వ ప్రకటన వల్ల కూడా అమరావతి రాజధాని ఏరియాలోని భవన నిర్మాణదారులు ఆలోచనలో పడ్డారని దీనివలన కూడా ఉపాధి తగ్గుతుందని అన్నారు. సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ క్లెమ్స్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై మహాసభలో చర్చించటం జరుగుతుంద ˊన్నారు. సమావేశంలో యూనియన్ తూర్పు కమిటీ అధ్యక్షులు పి.దీవెనరావు, నాయకులు టి.శ్రీనివాసరావు, డొంకరోడ్ జోనల్ అధ్యక్షుడు సీతయ్య, సాగర్, గాబ్రియల్, సత్యనారాయణ, రాజు పాల్గొన్నారు.

ఉషోదయ సూపర్ మార్కెట్ బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి

ఉషోదయ సూపర్ మార్కెట్ విస్తరణ తెనాలి ప్రాంత ప్రజలకు శుభకరమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక సుల్తానాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఉషోదయ సూపర్ మార్కెట్ బ్రాంచిని ప్రముఖ పారిశ్రామిక వేత్త, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, రావి భగత్‌దత్ దంపతులతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనతి కాలంలోనే ప్రజాదరణ పొంది రెండో బ్రాంచికి విస్తరించటం గొప్ప విషయమని, మేనేజింగ్ డైరెక్టర్ మన్నవ యుగంధర్‌ను అభినందించారు. కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వ్యాపారంలో నమ్మకమే పెట్టుబడి అని, ఆ నమ్మకమే ఉషోదయకు అనూహ్యమైన ప్రజాదరణ అందించిందన్నారు. ఎండి యుగంధర్ మాట్లాడుతూ 2005లో ఉషోదయ సూపర్‌మార్కెట్‌ను ప్రారంభించామని, ప్రస్తుతం నూతనంగా ప్రారంభించిన శాఖతో 21వ బ్రాంచిలకు విస్తరించినట్లు చెప్పారు. ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కాకతీయ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు డిఎల్ కాంతారావు, వీరవల్లి మురళి, కరణం వెంకటేశ్వరరావు, టి.వెంటకరమణరావు, రావి శ్రీను, ఎం.యుగంధర్, బి.బుజ్జి పాల్గొన్నారు.

పారంభోత్సవంలో ఎమ్మెల్యే శివకుమార్, కొత్త సుబ్రహ్మణ్యం

వైఎస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎర్రజెండా అండతోనే వాచాతి ప్రజల విజయం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి,- తాడేపల్లి రూరల్

గుండిమెడలో విజయోత్సవ సభలో మాట్లాడుతున్న జొన్నా శివశంకర్

ఎర్ర జెండా అండతోను, ప్రజా సంఘాల పోరాట పటిమతోను వాచాతి ప్రజలు సాధించిన విజయం స్ఫూర్తిదాయకమని, సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు అన్నారు. శనివారం రాత్రి, ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో తమిళనాడులోని వాచాతి ఆదివాసీల విజయోత్సవ కార్యక్రమం సభ సిపిఎం మండల నాయకులు పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో మలయాళీ అనే ఆదివాసి తెగపై 1992 లో అధికార యంత్రాంగం ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరిస్తున్నారని నెపంతో, తన బలగాలతో, అమాయకులైన ఆదివాసి మహిళలపై, అతి కిరాతకంగా దాడులు చేశారని అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు ప్రభుత్వ ఉద్యోగులు సైతం పాటు పడటం అన్యాయమని ఆయన అన్నారు. అదేవిధంగా 17 సంవత్సరాల బాలికపై ముగ్గురు వ్యక్తులు అతి కిరాతకంగా అత్యాచారం చేశారని అన్నారు. అంతేకాకుండా18 మంది ఆదివాసి మహిళలపై , బాలికలపై అత్యాచారానికి గురయ్యారని ఆయన అన్నారు. 215 మంది ఫారెస్ట్, రెవెన్యూ, పోలీస్ అధికారులను దోషులుగా నిర్ధారించి మద్రాస్ హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, శిక్షలు పడకపోవడం దారుణమన్నారు. ఆదివాసి వాచాతి మహిళలకు అండగా ఆయా ప్రజా సంఘాలు నిలిచాయన్నారు. పోరాట ఫలితంగా దోషులకు శిక్షలు పడటం వాచాతి ప్రజలు సాధించిన విజయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం నాయకులు బత్తుల సంసోను, బత్తుల వెంకటేశ్వరావు, పల్లె భార్గవ్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14వ సచివాలయం పరిధిలోని కెఎల్‌రావు కాలనీ, సీతానగరం ప్రాంతాలకు సంబంధించి ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి వైసిపి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాలసోమిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఇ.డేవిడ్‌రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. గర్భిణులకు అంగన్‌వాడీ కిట్లు అందజేశారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శివారెడ్డి, శ్రీనివాసరావు, పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ కిరణ్‌కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భవానీ, ఆరోగ్యమిత్ర సూర్యనారాయణ, ఎం.ప్రకాష్; బి.అనిల్, డి.దాసు, సిహెచ్.మధు, పద్మ, రాజేష్ పాల్గొన్నారు.

కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

సామాజిక తనిఖీ బృందానికి సహకరించండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బృందాలకు ప్రజాప్రతినిధులు సహకరించాలని సత్తెనపల్లి మండల అభివృద్ధి అధికారి జీవి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి ఎంపిడిఒ కార్యాలయంలో కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ 1 నుండి ఈ ఏడాది మార్చి 31 వరకు మండ లంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి 16వ విడత సోషల్ ఆడిట్ జరుగుతుందని, ఆడిట్ బృందానికి సహకరించాలని కోరారు. 1705 పనులకు 12 కోట్ల 63 లక్షల 88వేల 24 రూపాయలకు మేరకు ఉపాధి హామీ పనులు జరిగాయని వివరించారు. కార్యక్రమంలో ఎపిడి వెంకటనారాయణ, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎఇ భావన పాల్గొన్నారు.

టిడిపి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి పెదకూరపాడు

మండలంలోని పాటిబండ్ల సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొదముల కోటయ్యకు పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ శనివారం నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందించారు. అతను అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏరువ బాలిరెడ్డి, మాజీ ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, షేకు మాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్,డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ముంతాజ్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిలటరీ మౌలాలి పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో మతతత్వ పార్టీలను ఓడించండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రానున్న ఎన్నికల్లో మతతత్వ పార్టీలను ఓడించాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మారెడ్డి పిలుపు నిచ్చారు. నరసరావుపేటలోని కృష్ణవేణి మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం భారత్ బచావో మొదటి జిల్లా మహాసభ జరిగింది. సమావేశానికి భారత బచావో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.నవజ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ దేశంలో నేడు మతోన్మాద ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం కొద్ది మంది కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూరుస్తూ దేశంలో 80 శాతం మంది ప్రజలను మరింత పేదరికంలోకి నెట్టి వేస్తోందని విమర్శించారు. బిజెపిని ప్రశ్నిస్తున్న మేధా వులు, హక్కుల , ప్రజాసంఘాల నాయకులపై నిర్బంధ ఉపా చట్టం మోపి జైలు పాలు చేస్తోందని మండిపడ్డారు. ఈ నిర్బంధాలకు, దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజ లను యువతను ఐక్యం చేసి చైతన్యం నింపి ఉద్యమించా లని పిలుపు నిచ్చారు. పాలస్తీనా పై ఇజ్రా యిల్ దాడులను వెంటనే నిలిపివేయాలని తీర్మానం చేశారు. అనంతరం భారత్ బచావో పల్నాడు జిల్లా నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భారత బచావో స్టేట్ కౌన్సిల్ సభ్యులు బి. కోటేశ్వరరావు, జి.రత్నం, సీతా మహాలక్ష్మి, అందెశ్రీ, పిడిఎఫ్ రాష్ట్ర నాయ కులు వై.వెంక టేశ్వరరావు,ఎన్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘన జీవామృతం వినియోగిస్తే అధిక దిగుబడి

ప్రజాశక్తి-ఈపూరు

ఘనజీవామృతం పంట పొలంలో వినియోగించడం ద్వారా పెట్టుబడి తగ్గి మిగులు ఆదాయాన్ని పొందవచ్చని వినుకొండ డివిజన్ ఎంటి తిరుపతిరావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో డిఎంఎంటి డి.ప్రకాష్ రావు ఇంటివద్ద ఘనజీవామృతం తయారు చేయు విధానాన్ని రైతులకు వివరించారు.తయారీకి అవసరమైన 100 కేజీలు నాటు ఆవు పేడ,రెండు కేజీల బెల్లం,రెండు కేజీల శనగపిండి,ఒక కేజీ పుట్ట మట్టి,తగినంత ఆవు మూత్రం అవసరమన్నారు. అనంతరం రైతుల సమక్షంలో ఘనజీవామృతం ఎరువును తయారు చేశారు. రైతులను ఉద్దేశించి తిరుపతిరావు మాట్లాడుతూ ఎరువులు పై పాటుగా దుక్కిలో చల్లుకొని వ్యవసాయం చేసినట్లయితే భూమిలో కలిసిపోతుందని, తద్వారా భూమిలోనే సూక్ష్మజీవుల సంతతి పెరగడంతో పాటు భూమి సార వంతంగా అవుతుందని, కార్బన్ శాతం పెరుగు తుందని , మొక్కకు కావలసిన అన్ని పోషకాలు సమా నంగా అందు తాయని చెప్పారు. ఘనజీవామృతం వినియోగంతో రైతులకు పెట్టుబడి తగ్గి, అధిక దిగుబడులు వస్తాయని అన్నారు.

పేదల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. మండలంలోని లింగంగుంట్ల సచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మె ల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. వైద్య సేవలు నిమిత్తం వచ్చిన ప్రజలకు ఉచితంగా జగనన్న సురక్ష నార సంచులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 452 మంది వైద్య సేవలు పొందారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం, డాక్టర్ మమత ప్రియ, డాక్టర్ ఫణికుమార్, డాక్టర్ సిందుజా తదితరులు పాల్గొని వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి.ఈశ్వరరెడ్డి, విజయకృష్ణారెడ్డి, కె.నాగిరెడ్డి, డిపిఒ విజయభాస్కర్‌రెడ్డి, డిఎల్పీఒ డాక్టర్ పుట్టా రమ ణయ్య, ఈఓపిఆర్డీ విజయ్ కుమార్, పంచాయతి కార్య దర్శి కె.వి. శివప్రసాద్ ,సచివాలయ సిబ్బంది, వాలం టీర్లు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి లు, ఆశాలు, అంగ న్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కె.పి.రవీంద్ర

ప్రజాశక్తి-రొంపిచర్ల

స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ ఐ గా కె.పి.రవీంద్ర శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కోసూరు ఎస్ ఐ గా పనిచేస్తూ బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. ఈ సంద ర్భంగా రవీంద్రను పలువురు పోలీసులు కలిసి అభినం దనలు తెలిపారు. రానున్న ఎన్నికల సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల్లో గొడవలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని రవీంద్ర చెప్పారు. మండలంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తానని అన్నారు. కాగా, రొంపిచర్ల ఎస్ఐ గా పనిచేస్తున్న సిహెచ్ సురేష్ బదిలీపై నరసరావుపేట డియస్‌బి కి బదిలీ అయ్యారు.

నీటి సమస్యను గాలికొదిలేసిన ప్రభుత్వం

తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

వర్షాభావ పరిస్థితులలో రైతుల పంటలు పాడై పోతుంటే రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, వారికి భరోసా ఇవ్వాల్సిన జగన్ ప్రభుత్వం కక్ష్య, కార్పణ్యాలతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తూ పట్టించుకోవటం లేదని తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి శనివారం విమర్శించారు. కనీసం ఆరుతడి పంటల కన్నా నీటి విడుదల జరుగుతుందనే వివరాలు రైతులకు తెలియజేయకపోవడం దారుణమన్నారు. చెరువులన్నీ ఎండిపోయి తాగునీటి నిల్వలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, బోరులు అడుగంటుతున్నాయని అన్నారు. తాగునీటి అవసరాలపై ముందస్తు ప్రణాళిక విడుదల చేసి వివరాలు తెలియజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలపై కేసులు పెట్టటం, ఇబ్బంది పెట్టడం తప్ప ప్రజల సమ స్యలపై జగన్ ప్రభు త్వం ఆలోచన చేయడం లేదని విమర్శించారు. చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారని అన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న రూ 2 వేల కోట్ల ఆర్థిక బకాయిలలో దసరాకు ఇస్తామని ప్రకటించిన రూ 800 కోట్ల ఆర్థిక బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్.టి.యు సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి కె.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం స్టేషన్ రోడ్డులోని గాంధీ పార్క్ వద్ద ఆక్రందన దీక్ష పేరుతో ఎస్ టియు పల్నాడు జిల్లా కమిటీ నిరసన తెలిపింది.. ఈ కార్యక్రమానికి ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి యు. చంద్రజిత్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు ఇంత వరకూ చెల్లించలేదని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ హామీ నెరవేరలేదని,3,4,5 తరగతుల విలీనంతో పాఠశాల విద్యను నిర్వీర్యం చేశారని, చివరికి ప్రతినెల 1వ తేదీ చెల్లించాల్సిన వేతనాలు కూడా చెల్లించడం లేదని విమర్శించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎం సుభాని, గంగాధరబాబు, రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాస రావు ప్రసంగించారు.అనంతరం ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు వెళ్ళి డి.ఆర్.ఓ వినాయకంకు వినతిపత్రం అందజేశారు. దీక్షకు ఎఐటియుసి పల్నాడు జిల్లా నాయకులు కాసా రాం బాబు వైదన వెంకట్, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ సెల్వరాజ్ సంఘీభావం తెలిపారు.

రైతులు ఇబ్బందిపడుతున్నా పట్టించుకోరే

ప్రజాశక్తి - అచ్చంపేట

రాష్ట్రంలో కరువు కరాలనృత్యం చేస్తోందని, అయినా పాలకులు పట్టించుకోవడం లేదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రైతు సంఘ ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ విమర్శించారు. పెదకూరపాడు నియోజవర్గ పరిధిలోని పెదకూరపాడు, అమరావతి, అచ్చంపేట, క్రోసూరు మండలాలలో శనివారం సిపిఐ రైతు సంఘం బృందం శనివారం పర్యటిచింది. అనంతరం ముప్పాళ్ల నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ వర్షా భావంతో ఖరీఫ్ పంటలు ఎండిపోయి మిర్చి, పత్తి, వరి, మొక్కజొన్న, వేరుశనగ సాగుచేసినా పంటలు ఎండి పోయాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 680 మండలాలు ఉండగా దాదాపు 300 మండలాలలో లోటు వర్షపాతం నమోదైందని చెప్పారు. వర్షాలు లేక పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు రైతులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎకరాకు రూ.50 వేలు నుంచి రూ. 70 వేల వరకు పెట్టుబడులు పెట్టినట్లు రైతులు చెబుతున్నారని, ఆ పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని వివరించారు. ముఖ్యమంత్రి జగన్, మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్ర స్థాయిలో పర్యటించడం లేదని, అధికారులు అంత కన్నా సోమరుల్లా వ్యవ హరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి ప్రసాద్ మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్లు, మోటార్లు ఉన్నప్పటికీ విద్యుత్ సరఫరా లేక రైతులు పెట్టుబడులు పెట్టి నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైతే కేంద్ర బృందాలను రాష్ట్రానికి తీసుకువచ్చి జాతీయ విపత్తుగా ప్రకటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 27 ,28 తేదీలలో విజయవాడలో అన్ని రాజకీయ పార్టీలను రైతు సంఘాలను కలుపుకొని భవిష్యత్తు కార్య చరణ చేపడతామని చెప్పారు. అమరావతి, పెదకూరపాడు, బెల్లంకొండ అచ్చంపేట, క్రోసూరు మండలాలలో కృష్ణానది అందు బాటులో ఉన్నప్పటికీ రైతులకు నీటి కొరత ఉందని పాలకులు శ్రద్ధ వహించి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బైరా పట్నం రామకృష్ణ నియోజవర్గ సిపిఐ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు మండలం ఆరమండ్లలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలు భారీగా పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిపి భవనం పద్మలీల మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో ఆరోగ్య సురక్ష విశేష స్పందనతో కొనసాగుతోందన్నారు. తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ మాట్లాడుతూ సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు ప్రైవేట్ ఆసుపత్రుల కంటే దీటుగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అత్యంత ఖరీదైన మందులను కూడా ఉచితంగా రోగులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎంపిడిఒ శ్రీనివాస్ మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఆరోగ్య శిబిరాలు, సురక్ష క్యాంపుల్లో ప్రజలకు ఉచితంగా పలు రకాల ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి, వైసిపి రూరల్ అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, మార్కెట్ యార్డు చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు డాక్టర్ హుస్సేన్, డాక్టర్ శివగోపాల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సెప్టెంబరు 30వ తేదీన ప్రారంభించిన ఈ కార్యక్రమం శనివారంతో ముగిసింది. మండలంలోని 17 పం చాయతీలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి 7034 మంది ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు దుగ్గి రాల పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. కార్యక్రమాన్ని పాల్గొని విజయవంతం చేసిన అధికారులకు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.మల్లేశ్వరి, పెదకొండూరు సర్పంచ్ మేదరి సౌజన్య వైసిపి నాయకులు ఎస్. రత్నం, వి.రజిని పాల్గొన్నారు.

వైఎస్ఎన్ సీ ఫుడ్స్ రూ.5 లక్షల విరాళం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న చింతామణి ఫ్లోరింగ్ నిర్మాణానికి స్థానిక వైఎస్ఎన్ సీ ఫుడ్స్ శనివారం రూ. 5 లక్షల విరాళం అందజేసింది. దేవాలయంలో సీ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సింగంశెట్టి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ మన్నవ సందీప్ ఈ విరాళాన్ని దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ నేరెళ్ళ లక్ష్మి రాధికకు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యులు కె.వెంకట బాబురావు, ఎ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్జి రాజశేఖర్

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

ప్రజాశక్తి -తెనాలి

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని జూనియర్ సివిల్ జడ్జి పి. రాజశేఖర్ అన్నారు . శనివారం కొత్తపేటలోని సబ్ జైలును శనివారం ఆయన సందర్శించి, ఖైదీలకు అందుతున్న వసతులు, వారి ఆరోగ్యం గురించి తెలుసు కున్నారు. అలాగే వారికి అందించే ఆహారాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా ఉచిత న్యాయ సేవలు, సలహాలు అవసరమైతే మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ నుంచి పొందవచ్చు నన్నారు. కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాది అప్పల కిశోర్, మండల లీగల్ సర్వీసెస్ తరపున మెహబూబ్, సరళ పాల్గొన్నారు.

రోడ్డు పక్కన అభాగ్యుడు

ప్రజాశక్తి-తాడేపల్లి

గత రెండు రోజులుగా తాడేపల్లి సాయిబాబా గుడి సమీ పంలో సుమారు 70 ఏళ్ల వయసు ఉన్న ఓ అభాగ్యుడు కింద పడి ఉన్నాడు. కొంత మంది వ్యక్తులు చూసి శనివారం అతనికి మంచినీరు ఇచ్చి కుర్చీ లో కూర్చోబెట్టారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాధికారులు ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తడవని పొలాలు .. కుంగిపోతున్న రైతులు

- పెనుమూలి, కంఠంరాజుకొండూరు, చిలువూరు గ్రామాల పరిధిలో సాగునీటి సమస్య
- పంట పొలాలకు నెర్రలు
- బోర్లు వేసినా ఫలితం శూన్యం
- రైతుల పరిస్థితి అగమ్యగోచరం

ఇంజన్ల ద్వారా సాగునీరు అందించలేకపోతున్నాం

ప్రజాశక్తి - దుగ్గిరాల

అతివృష్టి,అనావృష్టి రెండూ రైతులకు శాపాలే. అతివృష్టి పంటను ముంపుకు గురి చేస్తే, అనావృష్టి పంట ఎదుగుదలనే శాసిస్తుంది. ప్రస్తుతం నెలకొని ఉన్న అనావృష్టి రైతులను అష్టకష్టాలపాలు చేస్తోంది. పంటను మాడ్చేస్తోంది. ప్రకృతి సహకరించకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోవడమే గాక మానసికంగా కుంగి పోతున్నారు. మండలంలోని పడమట వైపు ఉన్న గ్రామా లైన పెనుమూలి, కంఠంరాజుకొండూరు, చిలువూరు గ్రామాల పరిధిలోని పొలాలకు సాగునీరందక పంట పొలాలు నెర్రలు పగులుతున్నాయి. పంట ఎరుపెక్కి మాడిపోతోంది. పెనుమూలి గ్రామ పరిధిలో బోర్లు వేసినా ఫలితం లేదు. ఉప్పునీరు వస్తున్నాయి. దీంతో, ఆ ప్రాంతంలోని పొలాలు తడపటం రైతుకు తలకుమించిన భారంగా మారింది. చిన్నాచితకా రైతుల ఆర్థిక పరిస్థితులను తట్టుకోలేక, ఎండు తున్న పొలాలకు నీరందించే ప్రయత్నం చేయలేక పోతున్నారు. దీనికి తోడు గత రెండు నెలల నుండి ఈ ప్రాం తంలో వర్షాలు లేవు. దీంతో పంట రంగు మారి పోతోంది. వరుణుడి కటాక్షం కోసం ఎదురు చూస్తున్నారు. చినుకు పడకపోవడం, రిజర్వాయర్లలో పూర్తి స్థాయిలో నీరు లేక కాలువల ద్వారా అవసరమైన నీరు అందకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచ రంగా మారింది.

డీజిల్ ఇంజన్ల ద్వారా పంట పొలాలకు నీరు అందించలేక పోతున్నామని పెనుమూలి రైతు షేక్ శివయ్య అన్నారు. బోర్లలో ఉప్పునీరు వస్తోంది. అందువల్ల తడవలేకపోతున్నాము. కాలువలలో నీరు సక్రమంగా అందటం లేదు. ఇంత దారుణమైన పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదు. వర్షాలు కూడా కురవడం లేదు, ఈ సంవత్సరం పెట్టుబడి కూడా నష్టమే.

కళ్లముందే పంట మాడిపోతోంది

కళ్ళముందే పంట మాడిపోతున్నా ఏమి చేయలేని పరిస్థితి అని పెనుమూలి రైతు షేక్ మున్న ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు చేసి పది ఎకరాలు కౌలు చేస్తు న్నానని, వంట చేతికొస్తే గాని అప్పు తీర్చలేమని చెప్పారు. కానీ, పంట చేతికి వస్తుందన్న నమ్మకం లేదని అన్నారు.

ఆలపాటి 'పెళ్ళి కానుక'

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి నియోజకవర్గంలో ఆడపడుచులకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పెళ్లి కానుక అందిస్తున్న విషయం తెలిసిందే. స్థానిక తేలప్రోలుకు చెందిన షేక్ సాబిర్, హసీనా దంపతుల కుమార్తె నజ్మ కు వివాహ కానుకగా శనివారం కళ్యాణమండపంలో చీర, సారెతో పాటు ఉంగరం బహుమానంగా అందజేశారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీఎస్పీ రిటైర్డ్ ఆర్ ఎస్సై తాటి కృష్ణారావు నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం గాలిగోపురం ఎదుట యాచ కులకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు నాయుడు మాటాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.ఏడుకొండలు, హోటల్స్ అసోసియేషన్ నాయకులు కె.రాంబాబు పాల్గొన్నారు.

నిడుబ్రోలులో 'ఆయుష్మాన్ భవ'

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

నిడుబ్రోలు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే ఆరోగ్య మేళాను ఏర్పాటు చేశారు. ఆయుష్మాన్ భవ వైద్యశిబిరంలో గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలతో పాటు స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్యం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఎ.వెంకటేశ్వరరావు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎ.సాంబశివరావు, సూపరింటెండెంట్ డాక్టర్. రేష్మ , డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ రాంబాబు పాల్గొన్నారు.

మేలైన పద్ధతులతో పసుపు అధికదిగుబడులు

ప్రజాశక్తి-కొల్లిపర

పసుపు పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్ర శిక్షణ అధికారి వి.రామాంజనేయులు అన్నారు. శనివారం జిల్లా వనరుల కేంద్ర అధికారులు ఏరువాక శాస్త్రవేత్త కలిసి మండలంలోని తూములూరులో పసుపు – సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులకు తగు సూచనలు చేశారు. గ్రామంలో సాగు చేస్తున్న ఇతర పంటలకు సంబంధించి రైతులు అడిగిన ప్రశ్నలకు సందేహాలు నివృతి చేశారు. అనంతరం తూములూరు, దావులూరు గ్రామాల్లోని పసుపు, వరి ,మినుము, అరటి పంటలను క్షేత్ర సందర్శన చేశారు. పసుపు పంటలో తాటాకు తెగులు, ఆకుమచ్చ తెగులు, మినుము పైరులో వైరస్ తెగుళ్లను వ్యాప్తి జేసే రసం పీల్చే పురుగులు గమనించినట్లు చెప్పారు. వీటి నివారణకు తగు సూచనలు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం అధికారి శ్రీలత వాణి, లాంఫారం ఏరువాక అధికారి రాజవంశీ, వ్యవసాయ అధికారి వెంకట్రావు, కె.కిషోర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎం.నాగిరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయశాఖాధికారులు

వార్డుల్లో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక 5, 6 వార్డులలో శనివారం టిడిపి నాయకులు ప్రచారం చేశారు.వార్డుల్లో ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోను, కరపత్రాలను అందజేశారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి ప్రస్తావించారు. టిడిపి నాయకులు ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి జగన్ మోహన్‌రెడ్డి అన్యాయం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జి.దుర్గారావు, రాష్ట్ర సాధికార సమితి (కృష్ణబలజ) సభ్యుడు ఎ.నాగబాబు, ఐదో వార్డు అధ్యక్షులు జె.వెంకట రామాంజనేయులు పాల్గొన్నారు.

ఎపి ఫుట్‌బాల్ జట్టుకి ఎంపికైన కౌశిక్‌కు సన్మానం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో ఎపి ఫుట్‌బాల్ జట్టు అండర్ 19లో ఎంపిక అయిన గంప కౌశిక్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సత్తెనపల్లి నుంచి ఎపి జట్టుకు ఎంపిక అవడంలో కౌశిక్ కృషి ఎనలేనిదని అభినందించారు. సత్తెనపల్లి పేరు నిలబెట్టే విధంగా పోటీల్లో గెలవాలని కోరారు. మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు మాట్లాడుతూ హాస్పటల్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సామాజిక సేవ సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు.

3న ఎస్ఇఎఎస్ పరీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని అన్ని యాజమాన్యాలలోని ఎంపిక చేసిన 819 పాఠశాలల్లో నవంబర్ 3వ తేదీన స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎస్ఇఎఎస్) పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3, 6, 9వ తరగతి చదువుతున్న 20,495 మంది పరీక్ష రాస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలకు మండల స్థాయి కోఆర్డినేటర్లుగా ఎంఇఒ-2లు ముఖ్యభూమిక పోషిస్తారని, సర్వే నిర్వహణకు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్‌గా డి.ఇడి/బి.ఇడి/డిగ్రీ/ఇంజినీరింగ్/ పీజీ చదువుతున్న విద్యార్థులు వ్యవహరిస్తారని చెప్పారు. ఇప్పటికే ఎంఇఒ-2లకు శిక్షణ పూర్తి అయ్యిందని, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ఎస్ఈఎఎస్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

25న సహిత విద్య రిసోర్స్ పర్సన్ పోస్టులకు స్కిల్ టెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాలలో 2023 -24 విద్యా సంవత్సరానికి సహిత విద్య రిసోర్స్ పర్సన్ పోస్టులకు సంబంధించి అర్హుల జాబితా రూపొందించినట్లు సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల జాబితా తయారు చేశామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్కిల్ టెస్ట్ జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25న ఎంఆర్ కేటగిరీ అభ్యర్థులకు, 26న హెచ్ఐవి/విఐ కేటగిరీ అభ్యర్థులకు నిర్వహిస్తామని చెప్పారు. స్కిల్ టెస్ట్ కలెక్టరేట్‌లోని డిఆర్‌సి హాలులో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తామని చెప్పారు. ప్రాథమిక జాబితాను **http//sam-agrasikshaguntur.blogspot.com** వెబ్‌సైట్‌లో ఉంచినట్లు చెప్పారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

విజ్ఞాన్స్‌లో ఘనంగా దాండియా ఉత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న రత్తయ్య

వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో దసరా పండుగను పురస్కరించుకొని విద్యార్థులు దాండియా, బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ప్రాశస్త్యం విద్యార్థులకు వివరించారు. నలుగురిలో కలవలేకపోతున్నామకునే విద్యార్థులకు నవరాత్రుల్లో చేసే దాండియా నత్యాలు ఉత్సాహాన్ని అందిస్తాయన్నారు. స్నేహితులు, బంధువులతో కలిసి నృత్యం చేయడం, సంతోషంగా గడపడం వంటివన్నీ మీలో ఆత్మవిశ్వాసాన్ని నింపు తాయన్నారు. విద్యార్థులందరూ సంస్కృతి, సంప్రదాయాలను ఇదే విధంగా కొనసాగించా లన్నారు. ఆడపిల్లలు సల్లంగ బతకాలని కోరుతూ బతుకమ్మ పండుగకు ఆడపడుచులు ఊపిరి పోశారని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

సురక్ష క్యాంపును సందర్శించిన మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

విద్య, వైద్య రంగాలలో ఆంధ్రప్రదేశ్‌ని రోల్ మోడల్‌గా ముఖ్యమంత్రి అభివద్ధి చేస్తున్నారని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, యం.యల్.ఎ మద్దాలి గిరిధర్ అన్నారు. శనివారం సంపత్ నగర్, బందావన్ గార్డెన్స్‌లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మేయర్, ఎమ్మెల్యే పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటివద్దకే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చిన ఘనత దేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమైందన్నారు. నగర ప్రజలు ఈ హెల్త్ క్యాంపులను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. సదరు కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ, వైసిపి నాయకులు సాదు రాజేష్, బోగిసం ప్రసాద్, కంతేటి శ్యాం శేఖర్, ఖాజా మొహిద్దీన్, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కష్ణయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, ఈఈ సుందర రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న మేయర్, ఎమ్మెల్యే

ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో పల్నాడు జిల్లా పోలీసులు శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లు పాల్గొని పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సమాజానికి పోలీసు శాఖ చేసే సేవలు మరువలేనివని పోలీస్ వ్యవస్థ లేని సమాజాన్ని మనం ఊహించలేమని కొనియాడారు. పోలీసు వ్యవస్థ లేకపోతే సమాజంలో సంఘవిద్రోహ శక్తుల ఆగడాలకు అడ్డుఅదుపు ఉండదన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు, దేశంలో పోలీసులు నిత్యం పహారకాస్తు ప్రజల ధన మాన ప్రాణాలను రక్షిస్తున్నారన్నారు.విధి నిర్వహణలో అసువులు బాసిన వారి ప్రాణత్యాగం వెలకట్టలేనిదన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవి శంకర్ రెడ్డి , పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా ఎంతో మంది సైనికులు మరియు పోలీసులు సంఘవిద్రోహ శక్తులను ఎదుర్కొనే క్రమంలో బలి అవుతున్నారన్నారు. ఇప్పటివరకు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 26 (వీరిలో 9 మంది పల్నాడు జిల్లా వారు) మంది పోలీసు వారు వీరమరణం పొందారన్నారు. వీరమరణం పొందిన పోలీసు వారి యొక్క కుటుంబ సభ్యులను ప్రతి ఏడాది పిలిచి సత్కరించి వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా వీర మరణం పొందిన ఒక ఎస్సై మరియు 8 మంది పోలీస్ సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి, వారికి పల్నాడు జిల్లా పోలీస్ శాఖ తరపున జ్ఞాపికలు అందజేశారు.

పోలీస్ అమరుల కుటుంబ సభ్యులకు బహుమతులు అందజేస్తున్న మంత్రి అంబటి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు జిల్లా కోర్టు రోడ్డులో పోలీసు అమరవీరుల స్మారక స్తూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , శాసన మండలి సభ్యులు కే. ఎస్. లక్ష్మణ రావు, అడిషనల్ ఎస్పీ సుప్రజ తదితరులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది అక్టోబర్ 21 వ తేదీన పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకుంటున్నామన్నారు. నేటి కాలంలో పోలీసు ఉద్యోగం కష్టతరంగా వుందని , సంఘ వ్యతిరేక శక్తులను ఎదుర్కొంటూ శాంతి భద్రతల పరిరక్షణే తమ బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. నేటి తరంలో పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేని పరిస్థితి వుందన్నారు. పోలీసులు శాంతి భద్రతలు నెలకొల్పేందుకు రోజుకు 24గంటలు విధులు నిర్వహిస్తున్నారన్నారు.

గుంటూరులో

ఎంపిక చేసిన రహదారులకే నిధులు

వీక్షణం

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఎమ్మెల్యేలు ఎంపిక చేసిన రహదారులకే నిధులు మంజూరు అవుతున్నాయి. కొన్ని రహదారులకు మాత్రం నిధులు మంజూరు కావడం లేదు. ఎమ్మెల్యేలు సీరియస్‌గా దృష్టి సారించి నియోజకవర్గం మొత్తం మీద ఎదో ఒక ప్రధాన రహదారిని నిర్మిస్తే తమకు మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని భావించి ఆ రోడ్డుకోసమే సిఎం జగన్‌ను కలిసి నిధులు తెచ్చుకుంటున్నారు. అయితే ఇదే సమయంలో జిల్లాల్లో అధ్వానంగా ఉన్న రహదారులకు నిధులు మంజూరు కావడం లేదు. ఒక నియోజకవర్గంలో సాధారణంగా అభివృద్ధి చేయాల్సిన రహదారులు, కనీస మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి ఉన్నా పట్టించుకోని పరిస్థితులు ఉంటున్నాయి. వాహనదారులు ఎంత ఇబ్బంది పడుతున్నా పాలకులు పట్టించుకోని పరిస్థితులునెలకొంటున్నాయి. గుంటూరు నందివెలుగురోడ్డు నిర్మాణం ఏళ్ల తరబడి పూర్తి కాని పరిస్థితి నెలకొంది. పత్తిపాడు నియోజకవర్గంలో రహదారులు అధ్వానంగా ఉన్నా పట్టించుకునే నాధుడు లేరు.మూడేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉన్నా మేకతోటి సుచరిత నిధులు తీసుకురాలేక పోయారన్న విమర్శలు లేకపోలేదు. రెండేళ్ల క్రితం పత్తిపాడుకు సిఎం జగన్ ఇచ్చిన హామీలు నేటికి అమలు కాలేదు. గుంటూరు నగరంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. గుంటూరు ఎమ్మెల్యేల వినతులను కూడా పట్టించు కోవడం లేదని వైసిపిలోనే అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. గుంటూరు -బుడంపాడు, పొన్నూరు-చందోలు, గుంటూరు-పేరేచర్ల వయా పలకలూరు, నల్లపాడు-అంకిరెడ్డిపాలెం తదితర రహదారుల విషయంలో ఎమ్మెల్యేలు నిధులు కావాలని కోరినా మొర ఆలకించే నాధులు లేరు. ఇదే సమయంలో పెదకూరపాడు, మంగళగిరి నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నారు. తాజాగా 2006లో ఉడా రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం తెనాలి రోడ్డు విస్తరణకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రణాళిక రూపొందించారు. సుమారు అర కిలో మీటరు పొడవు ఉన్న తెనాలి రోడ్డు రద్దీ పెరిగిన నేపథ్యంలో విస్తరించాలని నిర్ణయిం చారు. అమరావతి-బెల్లంకొండ రోడ్డుకు విస్తరణ పనులు వేగంగా జరుగు తున్నాయి. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఈరహదారి నిర్మాణంను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అలాగే అమరావతి-తుళ్లూరు రహదారి పనులుకూడా చేపట్టారు. పొన్నూరు నియోజకవర్గంలో కూడా పలు రహదారులు వేగంగా అభివృద్ధి చేస్తున్నారు. కానీ బాపట్ల జిల్లా చందోలు నుంచి పొన్నూరుకు వచ్చే రహదారిని పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పల్నాడు జిల్లాలోని గురజాల నియోజ కవర్గంలో పలు రహదారులు బాగా దెబ్బతిన్నాయి. కొంతమంది ఎమ్మెల్యేలు అధికారులపై వత్తిడి తెచ్చి మరమ్మతులు చేయిస్తున్నారు. కొంత మంది అసలు పట్టించు కోకపోవడంతో ఎక్కడి గుంతలు అక్కడే ఉంటున్నాయి. పొలాలకు గ్రావెల్ రహదా రులు ఏర్పాటు చేయించడంలో ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయులు కొంత మేర కృషి చేశారు. అభివృద్ధి పనులు చేయించడంలో ఒక్కో ప్రజా ప్రతినిధి ఒక్కో రీతిలో స్పందిస్తున్నారు. మరో నాలుగు నెలల్లో ఎన్నికల కోడ్ రానున్న నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు తమ ఐదేళ్లపదవీ కాలంలో కొంత మేరకు అయినా రహదారుల అభివృద్ధి పనులపై దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది.

(ఎ.వి.డి.శర్మ)